సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 22, జూలై 2024 పేజీలు - 8

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుండి ఎడ తెరపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షం. గత రెండు రోజులు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికియాదాద్రి ఆలయ సన్నిధిలో తగ్గిన రద్దీ. ఆదివారం ఐనప్పటికీ నిత్యం భక్తుల సందడితో రద్దీగా ఉండే ఆలయ పరిసరాలు భక్తులు లేక బోసిపోయినవి. వర్షంలోతడుస్తూనే నారసింహుని దర్శించుకుంటున్న భక్తులు, భక్తుల రద్దీ తక్కువగా ఉండటముతో అరగంటలోపే స్వామి వారిని దర్శించుకుని వెనుతిరుగుతున్న భక్తులు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 25,23,042.

# వచ్చే మార్చినాటికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

- రాష్ట్ర ప్రజలతో పాటు నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి
- వేణుగోపాలస్వామి ఆలయంలో సంవత్సరంలోపు ముఖ్యమంత్రితో చండీయాగం జరిపిస్తాం
- రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రజలతో పాటు నల్గొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఈ ప్రాంతమంతా పచ్చని పంటలతో, పాడితో కళకళలాడాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం గోపాలాయిపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సుదర్శన యాగ సహిత రుద్ర యాగంలో పాల్గొన్నారు. వచ్చే మార్చినాటికి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 16 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగం పనులు పూర్తికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 2200 కోట్ల రూపాయలను మంజూరు చేయించడమే కాకుండా నిధుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్‌లో నిధులు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అందరూ బాగున్నప్పుడే దేశం, రాష్ట్రం బాగుంటాయని తెలిపారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని, ఇందులో భాగంగా ఒక్కరేజు రాష్ట్ర వ్యాప్తంగా 6000 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఆగస్టు మొదటి వారంలో లక్షన్నర రూపాలయ లోపు రైతులకు రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాలో జమచేస్తామని, ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. 32 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, అన్నదాలు సుఖంగా ఉండాలన్నదే తమ ఉద్దేశమని మంత్రి అన్నారు. నిరుద్యోగలకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఇటీవలే డిఎస్సీ పరిక్షలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో 2 కోట్ల రూపాయలతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు. వేణుగోపాల స్వామి దేవాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేత అయుత చండీయాగాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దేవాదయశాఖ శాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ మహేంద్ర కుమార్, స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర రావు, డిఎస్పీ శివరాం రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# గురిపూర్ణిమ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## రామగిరిలోని సాయిబాబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహణ



**నల్గొండ జిల్లా బ్యూరో**

గురుపూర్ణిమను పురస్కరించుకొని ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న సాయిబాబ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ కింది 32 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రామగిరి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నల్గొండ జిల్లాతో పాటు నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్డీఓఓ రవి, డిఎస్పీ శివరాంరెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ వాహనానికి మోక్షం ఎప్పుడో...?

- గత కొన్ని సంవత్సరాలుగా దర్శనం ఇస్తున్న వాహనం
- నిరుపయోగంగా ఉన్న వాహనాన్ని వాడుకలోకి తేవాలంటున్న స్థానికులు
- కొంపల్లి మిషన్ భగీరథ ప్లాంట్‌లో నిరుపయోగంగా వాటర్ ట్యాంకర్ వాహనం





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ (మెయిన్ సప్లై)లో గత కొన్ని సంవత్స రాలుగా ఆ వాహనం దర్శనం ఇస్తున్నదని స్థానికులు చెబుతు న్నారు. అత్య వసర సమయంలో ట్యాంకర్ ద్వారా మిషన్ భగీరథ నీళ్ళను అందించ టానికి గత ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యాక్షన్ వాటర్ ఇండి యా సౌజన్యంతో ప్లాంట్‌కు ఒక్కటి ఇచ్చారని స్థాని కులు చెబుతున్నారు. కానీ ఇట్టి వాహనం గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ ప్లాంట్‌లో నిరుపయో గంగా దర్శనం ఇస్తున్నది. ఇట్టి వాహనం స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణల వినిపిస్తున్నాయి. ఆ వాహనాన్ని చూస్తే కొత్త వాహనం ఉన్నట్టుగా ఉందని దీనిని వాడుకలోకి తీసుకురావాలని కొంత మంది అవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో వెనుక బాగం ట్యాంకర్ ద్వారా మిషన్ భగీరథ నీళ్లను అందించడానికి బాగుందని అట్టి వాహన మొత్తం చెత్త చెదారం తో నిండి వెనుక బాగం ట్యాంకర్ చేడి పోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. వాహనాన్ని చూస్తే ముందు భాగం, టైరులు చాలా బాగున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు ఆ వాహనాన్ని పట్టించుకోని ఆత్వసర సమయంలో చిన్న గ్రామాలకు సరిపోను మిషన్ భగీరథ నీళ్ళను అందించుటకు ఉపయోగించుకోవాలని కోరుతున్నారు.

# సర్వరోగాలకు చికిత్స ఆయుర్వేదం

డాక్టర్. రామచంద్ర



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సకల ఔషధాల నిధి ప్రకృతి అని.. దాన్ని పరిరక్షించుకుని సహజసిద్ధమైన ఆయుర్వేద ఔషధాలను ఉపయోగించడంతో ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులను సైతం న్యాయం చేయవచ్చని సిద్ధార్థ యోగ విద్యాలయం, ప్రకృతి వైద్యులు డాక్టర్ కే వై రామచంద్రరావు తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ – సిద్ధార్థ యోగ విద్యా నిలయం సంయుక్తంగా నల్గొండలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం ' ప్రకృతి జీవన విజ్ఞానం – ఆరోగ్య సదస్సు'. నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రముఖులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి పై అవగాహన ఉంటే చిన్నచిన్న రోగాలను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దీర్ఘకాలిక స్వల్పకాలిక సమస్యలను ప్రకృతిలో లభించే వివిధ ఫలాలు, గింజలు, ఆకులను ఉపయోగించుకొని సైతం దూరం చేసుకోవచ్చన్నారు. నేటి ఆధునిక జీవన విధానంలో ఆహార నియమాలు పైన అవగాహన లేకపోవడంతో ఒత్తిడికి గురి అవుతూ అనేక రకాల సమస్యలను ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే యోగ మెడిటేషన్ తో పాటు ఆరోగ్య నియమాలను పాటిస్తూ సహజసిద్ధమైన జొన్నలు రాగులు, మినుములు ఇలాంటి మిల్లెట్స్‌ను ఆహారంగా రోజువారిగా తీసుకుంటున్నంతో ఆరోగ్యం సిద్ధిస్తుంది అన్నారు. ఆధునిక విజ్ఞానం పేరుతో 80% ప్రజలు లక్షలు ఖర్చుపెట్టి పేదరికంలోనికి నెట్టపడుతున్నారని అన్నారు. వీటిపై చైతన్యం చేసేందుకే గత కొన్ని దశాబ్దాలుగా సిద్ధార్థ యోగ విద్యాలయం రామచంద్ర ప్రకృతి ఆశ్రమాల ద్వారా లక్షల మందికి పైగా నేచురల్ లైఫ్ సైన్స్ పై అవగాహన కల్పిస్తూ బిపి షుగర్ థైరాయిడ్ పిసిఓడి అధిక బరువు కిడ్నీ గౌట్ మానసిక రోగాలు యాసిడిటీ గ్యాస్ట్రిక్ మలబద్ధకం ఇమ్యూనిటీ తగ్గిపోవడం గుండె జబ్బులు బ్రెయిన్ స్ట్రోక్ సోరియాసిస్ తల తిరుగుడు వంటి వ్యాధులను ఆయుర్వేద చికిత్స ద్వారా నయం చేశామన్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.జి.పద్మ మాట్లాడుతూ రోజువారిగా తీసుకోవలసిన ఆహారము, నియమాలను ప్రాక్టికల్‌గా ఉదాహరణలతో వివరించి, సిద్ధార్థ యోగ విద్యాలయం డైట్ షీట్‌ను దైనందిక జీవితంలో అలవాటు చేసుకోవాలని స్ఫూర్తినింపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ద్వారా ఆరోగ్య సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య చేస్తున్నామన్నారు. రామచంద్ర ప్రకృతి ఆశ్రమంలో ఎంతోమంది చికిత్స తీసుకొని ఆనందంగా ఉన్నారని తెలిపారు. మానవ జీవన విధానం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగాలంటే అది కేవలం ఆరోగ్యంగా ఉండటంతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించి సహరిసిద్ధమైనటువంటి నేచురల్ లైఫ్ సైన్స్‌ను ప్రకృతి జీవన విధానాన్ని ఔషధాలను ఉపయోగించాలన్నారు. ప్రముఖ యూట్యూబ్ ఇన్ఫ్లెన్సర్ ఏచూరి శైలజ మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ప్రకృతి చికిత్స విధానం-ఆరోగ్య సదస్సుపై సిద్ధార్థ యోగ విద్యాలయం డాక్టర్స్ రామచంద్రరావు పద్మలతో ఇంత పెద్ద ఆరోగ్యసదస్సును నిర్వహించడం ఎంతో పెద్ద బృహత్ కార్యమని తెలియజేస్తూ ఇది నలగొండ వాసులకు ఎంతో ఉపయోగపడుతుందని దీనికి కృషి చేసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థలకు అభినందనలు తెలిపారు. నల్గొండ పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల నుంచి సుమారుగా సదస్సుకు 1200 పైగా ప్రముఖులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యావేత్తలు, విద్యార్థులు, క్రీడాకారులు, యువతి,యువకులు హాజరైనారు. వీరు సైతం మాట్లాడుతూ ఇలాంటి సదస్సును నల్గొండలో నిర్వహించి ప్రజలను చైతన్యం చేయడం అభినందనీయమని సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యానాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్స్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు బొమ్మపాల గిరిబాబు, పాముల అశోక్, లోకనబోయిన రమణ,గిరిధర్ రావు, నాగమణి రెడ్డి, ముక్కామల నరసింహ, ఎండి అజీజ్, దశరథ గౌడ్, పజూరి రవీందర్ రెడ్డి, ప్రముఖ పర్యావరణవేత మిట్టపల్లి సురేష్ గుప్తా, గౌడ్,ట్రస్మా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోడి శ్రీనివాస్ జి వి రావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు అవార్డులు అందచేత

కత్తుల అరుంధతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి అత్యుత్తమ జిపిఏతో పాటు ఉత్తమ గ్రేట్ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సత్కరించి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని నల్గొండ ఎంఈఓ కత్తుల అరుంధతి అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సిద్ధార్థ యోగ విద్యా నిలయం ఆధ్వర్యంలో నల్గొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2023 - 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివి 10 జీపీఏతో పాటు అత్యుత్తమ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం జ్ఞాపకాలను నల్గొండలోని చిన్న వెంకట ఫంక్షన్లో అందజేశారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ ఫ్యామిలీ సంస్థలు ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి విద్యార్థుల అభివృద్ధికై చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ రామచంద్రరావు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా నల్గొండ మండలంలోని 27 ప్రభుత్వ పాఠశాలల లో 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన 75 మంది విద్యార్థులను, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను చేనేత శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత మిట్టపల్లి సురేష్ గుప్తా, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు ముక్కామల నరసింహ ఎండీ అజీజ్, ప్రభుత్వ పాఠశాల పిడి బొమ్మ పాల గిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ చండూరు సేవ నూతన అధ్యక్షులుగా జానయ్య సంగు



చండూర్, మేజర్‌న్యూస్ ః లయన్స్ క్లబ్ చండూరు సేవ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన లయన్ జానయ్య సంగు. ఇమీడియేట్ పాస్ట్ మల్లిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ మోహన్ రావు తీగల, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కెవి ప్రసాద్‌ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు సంగు జానయ్యను లయన్స్‌క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై విశ్వాసంతో నాకు అప్పగించిన బాధ్యతలను అకుంఠిత దీక్షతో నిర్వర్తిస్తానని సేవ కార్యక్రమాలను సభ్యుల సహకారంతో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. నూతన కార్యదర్శి కోశాధికారిగా లయన్ లతీఫ్ పాషా, లయన్ వెంకట్ రెడ్డి, ఏనుగు ఏకగ్రీవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ శ్రీశైలం పున్న, లయన్ యాదగిరి గంజి యంజెఎఫ్ లయన్ సతీఫ్ కొత్తపాటి లయన్ నెల్లూరి శ్రీనివాసులు, లయన్ కోడి శ్రీనివాస్, లయన్ దోటి వెంకన్న, చిలుకూరి లవకుమార్, రఘుమారెడ్డి, నాగరాజు, మహేందర్, లయన్ కోడి అరుణ, లేడిస్ కో ఆర్డినేటర్ లయన్ స్వాతి సంగు, నాగలక్ష్మి, శ్రీవాణి పాల్గొన్నారు.

# జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

– పిట్టల బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్ఃఅఖిల భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలను రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ స్దాని ప్రభుత్వ ఆసుపత్రిలో పాల్గోని కేక్ కట్ చేసి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఎఐసిసి అధ్యక్షులు సాధారణ కాంగ్రేస్ కార్యకర్తగా జీవితంను మొదలు పెట్టి నేడు అత్యున్న స్దానం ఆఖిల భారత జాతీయ కాంగ్రేస్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారని తెల్పారు. 2009 నుండి 2013 వరకు కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా కొనసాగినారని,2014లో రైల్వే మంత్రిగా,2016నుండి 19 వరకు 16వ లోకసభలో పబ్లిక్ అకౌంట్స్ కమీటికి చైర్మన్‌గా,2021లో రాజ్యసభలో ప్రతిపక్షనాయకుడిగా పని చేసారని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్,భువనగిరి అసేంబ్లీ ఇంచార్జ్ ఎండి వాజిద్,చామల యువసేన నాయకులు హీరేకార్ శ్రీనివాస్,భువనగిరి పట్టణ సేవదళ్ అద్యక్షులు డాకురి ప్రకాశ్,సోమ రవీందర్ రెడ్డి,శనిగల ఉపేందర్,నరసింహ,జానీ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వార ఒక లక్ష ఆర్దిక సహాయం



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణానికి చెందిన 23వ వార్డు నివాసి కూలీ పెయింటర్ జేరిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి పిల్లల నిమిత్తం కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వార 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆర్దిక సహయంను అందించడం జరిగినది. ఈ కార్యక్రమములో పీసీసీ ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాటలాడుతు రోజువారి దినసరి కూలీగా జీవనం సాగిస్తున్న జేరిపోతుల మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా భాధాకరం అని తెల్పారు. సామాజిక మాంధ్యల ద్వార విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన కొడుకు పేరు మీద ఏర్పాటు చేసిన ఫౌండేషన్ నుంచి ఒక లక్ష రూపాయాలను అందించి తన మానవత్వంను చాటుకున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో దర్గాయి హరిప్రసాద్,బుషపాక బిక్షపతి,తోట మహేందర్,మాటూరి అంజనేయులు, బట్టు మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

# 100 గ్రాముల గంజాయి పట్టివేత

## ఐదుగురు వ్యక్తుల అరెస్ట్



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్లలో 100 గ్రాముల గంజాయి పట్టుబడింది. ఆదివారం నేరేడుచర్లలోని జానపాడు రోడ్‌లో మల్లికార్జున రైస్ మిల్ వెనుక భాగంలో ఉన్న ఖాలీ వెంచర్‌లో కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారని అందిన సమాచారం మేరకు నేరేడుచర్ల పోలీసులు అక్కడ వెళ్లి చాకచక్యంగా వారిని పట్టుకోగా వారు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటలో పనిచేస్తున్న బీహార్‌కు చెందిన రామచంద్ర మహారా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్ ప్రసాద్, మేళ్లచెరువు హేమలతండకు చెందిన ధీరావత్ ముకేష్, మీ గూడెం పాడు తండా పాలకీడు మండలానికి చెందిన మాలోతు సంతోష్, మఠంపల్లి మండలం మంచా తండాకు చెందిన రూపావత్ సాయికుమార్‌లుగా వారి వద్ద 100 గ్రామల గంజాయి దొరకడంతో వారిని అరెస్ట్ చేసి మొబైల్ స్వాధీనం చేసుకొని విచారణ జరిపిన అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రవిందర్ తెలిపారు. గంజాయి వినియోగదారులను పట్టుబడి చేసిన నేరేడుచర్ల సిబ్బందిని హుజూఐర్‌నగర్ సిఐ చలమందదరాజు అభినందించారు.

# బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా గురిజాల విన్సెంట్




భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా భువనగిరికి చెందిన గురిజాల విన్సెంట్‌ను నియమిస్తు యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ నియామకపు పత్రంను అందించారు.ఆదివారం బిజెపి కార్యలయంలో జరిగిన సమావేశంలో ఈ నియామకం ఉత్వర్వులను అందుకున్న జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు విన్సెంట్ మాటలాడుతు తనకు అప్పగించిన ఈ భాధ్యతను సక్రమముగా నిర్వహించి,జిల్లాలో బిజెపి కృషికి తన వంతు సహకారం అందిస్తానని తెల్పారు.రాబోయో స్దానిక సంస్దలలో బిజెపి పార్టీ గెలుపుకు అందరితో కలసి పని చేస్తానని తెల్పారు.తన నియామకంనకు సహకారం అందించిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పినారు.ఈ కార్యక్రమములో జిల్లా మైనార్టీ నాయకులు పోలిశెట్టి మార్కు,కాట సలోమాన్,మాధాను జోసఫ్,పోలిశెట్టి అమృతయ్య, స్లీవరాజు,కాట అరుణ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యుత్‌షాక్‌కు గురై పాడి గేదె మృతి

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో మహిళా రైతు గంగు సుమతికి చెందిన పాడి గేదే వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై శనివారం మృతి చెందింది. సుమారు 1,20,000 రూపాయల విలువైన పాడి గేదే ప్రతిరోజు పది లీటర్లు పాలు ఇస్తుందని మహిళా రైతు చెప్పారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడి గేదె మృతి చెందడంతో రైతు కుటుంబం పోషణ భారంగా కానుందని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని పలువురు కోరారు.

### రామన్నపేటలో ఈనెల 27,28 తేదిలలో జరుగు

# తరగతులను జయప్రదం చేయండి

## - కల్లూరి మల్లేశం



భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 27,28 తేదిలలో జిల్లాలోని రామన్నపేట పట్టణంలో జరుగుతున్న సిఐటియు తరగతులను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా ఆదివారం భువనగిరిలో మధ్యాహ్న బోజన కార్మికుల యూనియన్ జనరల్‌బాడి సమావేశం నిర్వహించారు.అనంతరం కరపత్రంను విడుదల చేసారు.కల్లూరి మలేశం మాటలాడుతు దేశంలో నరేంద్ర మోడీ అదికారంలోకి మూడవ సారి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని చెప్పారని,దేశ సభజ వనరులైన బోగ్గు గనులను ప్రైవేట్ పరం చేస్తామని,తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బోగ్గు గనులను కార్పోరేట్ సంస్దలకు ధారదత్వం చేస్తారని తెల్పారు.కార్మికులకు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,వేతనాలు 26వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా సహయ కార్యదర్శి బోడ భాగ్య,కార్మికులు వరలక్ష్మి,భూలక్ష్మి,వెంకటేశం,కృష్ణ,యాసీన్,ఉమా పాల్గోన్నారు.

# డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనివాస్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి శ్రీనివాస్ నియామక మయ్యారు. ఈ మేరకు యూనియన్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణారెడ్డికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి విషయంలో ముందుండి పాత్రికేయుల సమస్యలపై పోరాడుతానని, యూనియన్ మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయినా సందర్భంగా తుంగతుర్తి మండల సహచర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# బోరు బావిలో పడి రైతు మృతి

## కలకోవలా విషాదం

మునగాల,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని కలకోవ లో ఆదివారం బోరు బావి లో మోటార్ దింపేందుకు బావి లోని దిగిన రైతు ఊపరి ఆడక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన కొమర్రాజు లక్ష్మయ్య బోరు బావి లొ దిగాడు.ఊపిరి ఆడక బావి లో మృతి చెందాడు.గమనించిన స్థానికులు పోలీసులకు అధికారులకు సమాచారం ఇచ్చారు.స్పందించిన తహసిల్దార్ వర్షం లో సంఘటాన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని క్రేన్ సహాయం తో బయటికి తీసారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఏకకాలంలో రెండు లక్షల రైతు

# రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది

## అన్నేపర్తి జ్ఞాన సుందర్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాపని బాయి తండా లో రుణమాఫీ అయిన సందర్భంగా రైతులు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పులు చేసింది. నాటి ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం వలన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నది. అయినప్పటికీ ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసిన చరిత్ర భారతదేశ దేశంలో కేంద్ర ప్రభుత్వం గానీ ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదు. రెండు లక్షల రుణ మాఫీ చేయడం వలన ప్రభుత్వం పై 31వేల కోట్ల భారం పడుతుంది. భారమైన బాధ్యత తీసుకుని రెండు లక్షల రుణమాఫీ చేయడం ఒక గొప్ప విషయంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఎన్నికల వేల ఓటర్ల ఇంటింటికీ తిరిగి ఓట్లు అడిగినాము, అదే విధంగా ఇపుడు ఇంటింటికీ వెళ్లి రైతు రుణ మాఫీ గురించి చెప్పాలని ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకులను కోరినట్లు తెలిపినారు. కార్యక్రమంలో నాయకులు మంగమ్మ, కమల, పట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్స్ ప్రారంభం

## వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : భవిష్యత్‌లో ఆర్థికంగా ఎదగాలను కునే వారికి మా ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్‌లో ప్లాట్స్ పై పెట్టుబడి ఒక సువర్ణ అవకాశం అని ఎస్వీ కనక మైపిల్ హోమ్స్ వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండ లంల్లోని మల్లాపురం గ్రామ శివారులో ఎస్వీ కనక వారి మైపిల్ హోమ్స్ వెంచర్‌ని ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభించారు. మొదటగా వెంచర్స్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం మొదలుపెట్టారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన పలు వెంచర్స్ అధినేతలు,రాజకీయా నాయకులను, ప్రజా ప్రతినిధులను స్టేజి మీదికి ఆహ్వానించి వెంచర్ యొక్క ప్రత్యేకతల గురించి అలాగే మైపిల్ హోమ్స్ లోనే పెట్టుబడి ఎందుకు పెట్టాలి అనే అంశాలపై మార్కెట్ సిబ్బందికి, కస్టమర్లకు వివరించారు. అనంతరం మార్కెటింగ్ సిబ్బంది . కస్టమర్లు వెంచర్ నీ పరిశీలించి అందులో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని సౌకర్యాలతో వెంచర్ ప్రారంభించడంతో పెట్టుబడి పెట్టే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని వారు తెలిపారు. మీరు ఇప్పుడూ పెట్టబోయే చిన్న పెట్టుబడి రేపు మిమ్మల్ని లక్షాదీకారిని చేస్తుందని, భూమి పై పెట్టిన పెట్టుబడి ఎప్పుడూ లాభాన్నే ఇస్తుందని అన్నారు. యాదాద్రి కి అతి సమీపంలో ఉండడం మా వెంచర్ ప్రత్యేకత అన్నారు. ఇక్కడి నుండి రైల్వే స్టేషన్ కేవలం 10 నిమిషాల ప్రయాణం, భువనగిరి బస్టాప్ 20 నిమిషాల ప్రయాణం అన్నారు. వైటిడిఏ, రేరా అనుమతులతో పేద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే ధరలతో వెంచర్ ప్రారంభించాం అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులను సంజీవ రెడ్డి పులా బొకెలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంపద ప్రాజెక్టు ఎండీ సునీల్ కుమార్, నరేందర్కుమార్, రాము, రమేష్, ఉదయ్, స్థానిక రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మార్కెటింగ్ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.



# ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన మునికుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం లోని సంక్షేమ ఎస్సి హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను. హాస్టల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను అడిగి వివరాలు తెలుసుకుంటున్న బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు. సంక్షేమ హాస్టల్ లను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పరిశీలించి. హాస్టల్లో పరిస్థితులపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపునిచ్చింది. అందులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ ఎస్సీ మోర్చా పిలుపు మేరకు. నల్లగొండ పట్టణంలోని ఎస్సీ సంక్షేమ బాయ్స్ హాస్టల్స్‌కి వెళ్ళి హాస్టల్‌లో నెలకొన్న పరిస్థితులు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ మా హాస్టల్‌లలో కనీసం మౌలిక సదుపాయాలు వసతి కూడా లేవని.. పేరుకు 5 బాత్ రూమ్స్ ఉన్న 50 మందికి ఒక్క బాత్ రూమ్స్ మాత్రమే పనిచేస్తుంది అని.. రోజు మధ్యాహ్న భోజనానికి పప్పు మాత్రమే పెడుతున్నారని.. పోషక ఆహారం సరిగ్గా అందించని కారణంగా మాకు ఆరోగ్యం దెబ్బతింటుందని.. విద్యార్థులు వాపోయారని సంక్షేమ హాస్టల్లో కనీసం.. మెనూ సక్రమంగా పాటిస్త లేరని..పారిశుద్ధ సమస్య కొట్టొచ్చినట్టు కనబడుతుందని. హాస్టల్ విద్యార్థుల భద్రత విషయంలో అనేక లోపాలు కనబడుతున్నాయని..కనీసం హాస్టల్‌లో ఎమర్జెన్సీ మెడికల్ కిట్టు సదుపాయాలు కుడా లేవని.. ప్రత్యేక వంటగది.. డైనింగ్ హాల్..లేవని పరిశుభ్రమైన మంచినీటి సదుపాయం.. హాస్టల్లో వెంటిలేషన్ సమస్య.. అపరిశుభ్రత.. శానిటేషన్ సమస్యలు..స్పష్టంగా కనపడు తుందని హాస్టల్‌లో సిబ్బంది కొరత.. రెగ్యులర్ సిబ్బంది లేరని.. ఇన్చార్జి వార్డెన్లపైన ఆధారపడుతూ జిల్లా సంక్షేమ అధికారులు కాలం వెళ్లదీస్తున్న అని పర్యవేక్షణ లోపం.. కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా.. విద్యార్థుల.. ఆరోగ్యాలు, వారి భద్రత విషయంలో ప్రభుత్వం చెలగాటమాడుతున్నట్లు కనిపిస్తుందన్నారు. హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణం లేక కిరాయి భవన యజమానులకు బిల్డింగు కిరాయి నెలల తరబడి ప్రభుత్వం నుంచి బకాయిలు రాకపోవడంతో.. హాస్టల్ నిర్వాహకులు.. కనీస వసతులు కల్పించడంలో చేతులెత్తేస్తున్నారని.. వెంటనే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేయాలని.. హాస్టల్ బకాయిలను చెల్లించాలని.. డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల.. దళిత బహుజన విద్యార్థులు సంక్షేమ హాస్టల్‌లో అవస్థలు పడుతున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు బాకీ నరసింహ, దాసరి ఈశ్వర్, దాసరి కృష్ణ, ముత్యాల శంకర్ రెడ్డి, అదిమళ్ళ దెవేందర్, పోతేపాక శంకర్, దాసరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

## ఎక్సోపోస్టర్ ఆవిష్కరించిన ఎస్ఐ యాదయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఎక్సో పోస్టర్ల ఆవిష్కరణను చింతపల్లి మండల ఎస్ఐ బి.యాదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్ఐ చంద్రారెడ్డి, చింతపల్లి మండలం ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు వెలుగు శ్రీను, ప్రధాన కార్యదర్శి బోడ రాజు, కోశాధికారి నల్ల శంకర్, ఉపాధ్యక్షులు మస్కు గిరి, గౌరవ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణ గౌడ్, సుధాకర్, జి.శ్రీశైలం, మహేష్, రమేష్, నయీమ్, శివ, కిరణ్, శ్రీశైలం, విష్ణు, రాము, మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - నారాయణ ప్రవీణ్ రెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఇస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ అందిస్తుందని అన్నారు. సంక్షేమాన్ని విస్మరించకుండా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమలు చేస్తున్నారని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఆరు గ్యారెంటీలను వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి ద్వారా మాత్రమే ప్రజలు గుర్తుంచుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 62 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారని ప్రభుత్వం రెండు వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గ్యాస్ ద్వారా 168 కోట్లు ఖర్చు చేసిందని గృహజ్యోతికి 640 కోట్లు వేసించినట్లు తెలిపారు.

## రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతు బీమా కొత్త పాలసీ సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నం దున రైతు బీమాకు సంబంధించి కొత్త అప్లికేషన్లు మండల పరిధిలో ఐదు క్లస్టర్లలో సోమవారం నుండి దరఖా స్తులు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తెలిపారు. ఇంతకుముందు సంవత్సర లలో రైతు బీమా పథకంలో దరఖాస్తు చేసుకోని వారు జూన్ 28వ తేదీ 2024 వరకు డిజిటల్ సంతకం కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు రైతు బీమా అప్లికేషన్ ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, నామిని ఆధార్ కార్డు, జిరాక్సు జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఆయన మండల రైతులను కోరారు. దరఖాస్తు ఆధార్ కార్డులు 18 సంవత్సరముల నుండి 59 సంవత్సరముల వరకు ఉన్న రైతులు రైతు బీమాకు అర్హులని ఆయన తెలిపారు.

### చందులాల్‌నాయక్ పదవి విరమణ

## సన్మానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని శ్రీసాయి పిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గెజిటెడ్ హెడ్ మాస్టర్ రామవత్ చందులాల్ నాయక్ ఉద్యోగ పదవీ విరమణ సన్మాన మహోత్స కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై రమావత్ చందులాల్ నాయక్‌కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నల్గొండ పార్లమెంట్ కోర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్, నాగ భూషణం, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, ఎంఈవో మాత్రు, రామకృష్ణ ఉద్యోగ ఉపాధాయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గోడకొండ్ల గ్రామంలో పారిశుద్ధం అస్తవ్యస్తం

### దోమలతో పరేషాన్ అవుతున్న గ్రామ ప్రజలు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు కలగచేసుకొని పారిశుద్ధంపై శ్రద్ధ చూపాలని వివిధ గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చింతపల్లి మండలం గోడకండ్ల గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ లేకపోవడంతో దోమలు విపరీతంగా దాడి చేస్తున్నాయి. దోమలు కరవడం వల్ల విష జ్వరాలు బారిన పడే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నాన్ వెజ్ మార్కెట్‌తో పాటు పందులు కూడా ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనల వ్యక్తం చేస్తున్నారు. గల్లీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వలన కొంత ఉపశమనం ఉంటుందని వారు అన్నారు. స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ వెంటనే దీనిపై చర్య తీసుకోవాలని, శానిటేషన్ పై శ్రద్ధ పెట్టాలని, గ్రామ మహిళలు కోరుతున్నారు. కల్లు కాంపౌండ్, సాయిబాబా గుడి, ఆర్టీసీ కాలనీ సమీపంలో పందులు ఎక్కువగా ఉండటం వలన దోమలు విజృంభిస్తున్నాయి ఆని వారు అన్నారు.

***సెక్రటరీ పద్మ వివరణ...*** గ్రామంలో త్వరలో ఫాగింగ్ నిర్వహిస్తామని అన్నారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఎన్నిక

### అధ్యక్షులుగా బుచ్చిబాబు ఎన్నిక



నేరేడుచర్ల మేజర్ న్యూస్: నేరేడుచర్ల మండలం ఫోటో అండ్ వీడియా గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా పంగ బుచ్చిబాబును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చందమల్ల చరణ్ కోశాధికారిగా మచ్చ సునిల్, ఉపాధ్యక్షులుగా రాపోలు సురేష్, సందీప్ వర్మని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సలహా ఉద్దోజు శ్రీనివాసచారి, మండల అధ్యక్షులు చందమల శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు బాలస్వామి సైదులు మచ్చ రవి వింజమూరి వెంకటేశ్వర్లు నరసింహ చారి సీనియర్ ఫోటోగ్రాఫర్లు వి గణేష్, ఆర్కే రాజేష్, సందీప్, మధు, శంకర్ కిషోర్, తరుణ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అందులో సాయిబాబా దేవాలయాలను ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలాన్ని సాయి భక్తులతో కిటకిటలాడాయి. కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ 29వ వార్డులో గల సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని



రకరకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్తా, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయం శంఖాభిషేక పూజ, లక్ష పుష్పార్చన మల్లెలతో సహస్రనామాలతో సాయంత్రము శ్రీ సాయినాధునికి అజ్ఞానందకారంలో ఉన్న మానవుని జ్ఞానవైపు నడిపించే బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపమే గురువు.. ఉదయం నగర సంకీర్తన, కాకడ హారతి, గణపతి హెూమం, పంచామృతాభిషేకము, సమస్తాన హారతి, అష్టోత్తర పూజ, యాగశాలలో పూర్ణాహుతి, శంకు పూజ, మధ్యనా హారతి, భక్తులచే శంకులతో సాయినాధునికి అభిషేకం, పూర్ణహుతి తదుపరి బాబా అన్న ప్రసాదం, సాయంత్రం 6 గంటలకు సంధ్య హారతి, సంకీర్తన, శహాస్ర దీపాలంకరణ, ఆశీర్వాదము, హారతి, సాయంత్రం 6:30కి సాయినాధుని పల్లకి సేవ, రాత్రి 9 గంటలకు తేజ్ హారతి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక పూజలు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు పూజ అనంతరం గోశాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవం చేశారు. విద్యుత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, నాగభూషణం మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, లింగంపల్లి వెంకటయ్య, ట్రస్ట్ సభ్యులు కే.వెంకటయ్య, వి.కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పురోహితులు, వేలాదిమంది భక్తులు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదలతో పాటు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు గోశాలను సందర్శించి గోమాతకు పూజలు చేశారు. కురుమేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, వివిధ గ్రామాలకు చంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల సాయి బాబ గుడిలో డా॥చినుకని ప్రసాద్ ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥శివప్రసాద్ మాటలాడుతు ప్రజలందరికి గురిపౌర్ణమి శుభాకాంక్షలు తెల్పారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ పూజలో సత్యనారాయణ, యాదమ్మ, బోయ సంజీవ,బాలంత్రపు సత్యనారాయణ మూర్తి పాల్గోన్నారు.





**గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాలలో కల్మలచెర్వు, గరిడేపల్లి శిరిడి సాయి మందిరాల్లో సాయి నామస్మరణలతో భక్తి పరవ శ్యంలో గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి శిరిడి బాబాను దర్శించుకునేందుకు బారులు తీరి ఎంతో భక్తి శ్రద్దలతో దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు తీసుకొని భజన కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. ఎంతో ఘనంగా నిర్వాహకులు నిర్వహించారు.

**నడిగూడేం :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో ఆదివారం గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం కాగాడ హారతి తో పూజా కార్యక్రమాలు ప్రారంభించి అభీషేకాలు, పుష్పార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు శ్రీపాద రామ చంద్రయ్య సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దోరేపల్లి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ,సాయి సేవా సమితి అధ్యక్షులు వెంకటే శ్వరావు,కార్యదర్శి కృష్ణయ్య,కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్



పిఏపల్లి, మేజర్ న్యూస్ః ఆదివారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ 21000 రూపాయల పిల్లి వెంకటమ్మ భర్త ముత్తయ్యకి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ, పిఏపల్లి మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శిరసువాడ శ్రీను, బొల్లిమర్ల లింగయ్య యాదవ్, కురాకుల వెంకటయ్య, నారాయణదాసు నాగేష్, మెగావత్ శ్రీరామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని



అన్ని మండలాలకి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని 346 మంది లబ్దిదారులకు 98,40,500 విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సీపీఐ మాజీ ఎంపిపీ పల్లా నర్సింహారెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోర్డినేటర్ సిరాజ్ ఖాన్, నాయిని మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్, నాగ భూషణం, వేమన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, జెడ్పిటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, వెంకటేష్ సాయి రాథోడ్ మకట్‌లాల్, కో ఆప్షన్ సభ్యులు సద్దిక్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పుల్‌వీల్స్ ట్రాక్టర్ నడిపితే చర్యలు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః పొలాల దున్నకాల సీజన్ మొదలు కావడంతో ఇష్టానుసారంగా ప్రధాన రహదారులపై పుల్‌వీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవని శాలిగౌరారం ఎస్సై సైదులు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రోడ్డుపై పుల్‌వీల్స్‌తో వాహనాలు నిత్యం తిరగడం ద్వారా రోడ్లపై గీతలు పడుతూ కంకల తేలి గోతులు పడుతున్నాయి అన్నారు. గోతుల్లోని లోతు తెలియకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఎవరైనా పుల్‌వీల్స్‌తో రోడ్డుపై ప్రయాణిస్తే ట్రాక్టర్ సీజ్ చేయడంతో పాటు లైసెన్స్ కూడా రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కావున ట్రాక్టర్ యాజమాన్యులు డ్రైవర్లు సహకరించాలని కోరారు.

# హింధూ ఉపాధ్యాయ సమితి వ్యాస పౌర్ణమి, జాతీయ పురస్కరాల స్వీకారం





చండూర్ మేజర్ న్యూస్ః వ్యాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం కర్నూల్‌లో నిర్వహించిన హిందూ ఉపాధ్యా సమితి వ్యాస మహర్షి జాతీయ పురస్కారాలను చండూరు మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు తెలుగు ఉపాధ్యాయులు, చండూరు సాహితీ మేఖల సభ్యులు సుదీర్ బాబు, డాక్టర్ సచ్చిదానందం, నిర్మలానందం స్వీకరించారు. నల్లగొండ జిల్లాకు చెందిన చొల్లేటి వినోబాచారి, కాసోజు భూషణ్ అచార్యాలు ఈ కార్యక్రమంలో పురస్కారాలు పొందారు. తెలుగు ఉభయ రాష్ట్రాలకు చెందిన పలువురు ఆధ్యాత్మియ వ్తేలు హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుల డేగల మహేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇడుకోజు రాఘవేంద్ర చారి, కర్నూలు మాజీ ఎంపీ టిజి వెంకటేష్, పాణ్యం శాసనసభ్యులు గౌరు సుచరిత, కర్నూలు శాసన సభ్యుడు టి.జి. భరత్ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరు ముగ్గురు తెలుగు భాషా ఉపాధ్యాయులుగా, జాతీయవాద, ఆధ్యాత్మిక సేవలకు గాను ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సాహితీ మేఖల అధ్యక్ష కార్యదర్శులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం శాస్త్రి, పున్న అంజయ్య, మంచుకొండ చిన్న భిక్షమయ్య, చండూరూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం పలువురు ఉపాధ్యాయులు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# స్వర్ణగిరీశుని స్వామి వారికి సువర్ణ కుంభ తీర్థ కార్యక్రమము

భువనగిరి మేజర్‌న్యూస్ఃఉదయం 5 గంటలకు వేద పండితులు స్వామి వారిని సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం లక్ష్మి అమ్మవారి కొలువై ఉన్న గో పృష్ట దర్శనాన్ని భక్తులు దర్శించుకున్నారు. 6 గంటలకు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కుంభ తీర్థ కార్యక్రమమును అర్యకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. 7 గంటలకు వేయి నామాలను పఠిస్తూ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చనను నిర్వహించారు. గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరఃగురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ఆదివారం గురుపౌర్ణమీ సందర్బంగా గురువుగారైన రామానుజుల వారికి అభిషేకం నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే స్వర్ణగిరిశుని నిత్యకళ్యాణం ను వైభవోత్సవ మండపంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరిలో జరుగుతున్న అన్నప్రసాదంలో ఆదివారం 3వేలకు పైగ భక్తులు అన్న ప్రసాధాన్ని స్వీకరించారు. సాయంకాలం 5ః30నుంచి 6ః30వరకు ప్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని మాఢవీధులలో తిరువిధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సాయంకాలం సహస్రదీపాలంకరణ సేవను ఘనంగా నిర్వహించారు.



# బిసి (డి )లో మేరు కులస్తులకు న్యాయం జరగడం లేదు

## తెలంగాణ మేరు సంఘాల జేఏసీ నేతల విజ్ఞప్తి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కులవృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్తులకు బి సి (డి) లో సరైన న్యాయం జరగడం లేదని తెలంగాణ మేరు సంఘాల జేఏసీ నేతలు ఆవేదన చెందారు. బి సి ( డి) లో ఉన్న తమను బీసీ (ఏ)లోకి మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగు ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మేరు సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మునిగాల రాము, జేఏసీ వ్యవస్థాపకులు వెంకట్రాజం లు ఇతర నాయకులతో కలిసి మాట్లాడారు. మేరు కులస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ సహాయం మేరుకులస్తులకు అందడం లేదని వాపోయారు. బట్టలు కుట్టే వృత్తిమీద మీద ఆధారపడ్డ తమకు ప్రభుత్వ స్కూల్ యూనిఫామ్ లను కుట్టే టెండర్ తమకు అప్పగించాలని కోరారు. టైలర్ షావులకు ఉచిత కరెంటు ఇవ్వాలని, 60 ఏళ్లు నిండిన ప్రతి మేరు కులస్తులకి పించను అందజేయాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉప్పల్ బగాయత్తులో తమకు ఇచ్చిన స్థలంలో భవన నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా నెరవేర్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేఏసీ నేతలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మేరు సంఘం నేతలు కందుల ఉమాపతిరావు ,పోల్కం శ్రీనివాస్, శీలం నగేష్, కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### భగవాన్ మహవీర్ పశు రక్షా కేంద్ర అహింసా ధామం ప్రతినిధులను సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః భగవాన్ మహవీర్ పశు రక్షా కేంద్ర అహింసాధామ్ మంత్రి ముల్‌చంద్ భాయ్ ఛేడా,సి.ఐ.ఓ. గిరిష్‌భాయ్ నగడా,ప్రచార ప్రసార సంయోజకులు ప్రవీణ్ భాయ్ హరియాలు నగరానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, నిర్మల్ సింఘ్వీ,దినేష్ గోసర్,పంకజ్ సావ్లా,ఘన్‌శ్యామ్ పటేల్, నవీల్ మెహతా, హంసరాజ్ పటేల్, రమేష్ పటేల్ తదితరులు పాల్గొని,అహింసాధామ్ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేఖ్ జియాఉద్దీన్ అహ్మద్‌నుకూడా ఎం.వి.అండ్ ఆడిట్ సంగారెడ్డి కార్యాలయానికి ఆయన బదిలీ అయ్యారు.




# గంగాధర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ గంగాధర్‌కు బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆర్గనైజర్స్ నక్క రమేష్, పద్మ పాండురంగం ఆధ్వర్యంలో గంగాధర్ పుట్టినరోజు వేడుకలు తన స్వగృహంలో మిత్రులందరి సమక్షంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గంగాధర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ... తన పుట్టినరోజు గుర్తుంచుకొని మా ఇంటికి వచ్చి పుట్టినరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మిత్రులందరికీ గంగాధర్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మిత్రులు నామాల కృష్ణ , మనోహర్ యాదవ్, వెంకటేశ్వర్లు ,పయ్యావుల సత్తయ్య , దేవేందర్ ,మల్లేష్ గౌడ్, గడ్డమీద సత్యనారాయణ, పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ వాసులు అధైర్య పడవద్దు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అపార్ట్మెంట్ వాసులు అధైర్య పడవద్దు అని తమ సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 16 మరియు 17 లో ఉన్న అపార్ట్మెంట్ వాసులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు సిసి రోడ్లు, డ్రైనేజీ, కలుషిత నీరు ,రోడ్లపై నిలువుతున్న వాహనాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఈ సమస్యలను సావధానంగా విన్న కార్పొరేటర్ అన్నింటిని నోట్ చేసుకొని, వాటి పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులకు కొన్ని సూచనలను తెలియజేశారు. అందరి సహకారంతో బస్తీలను సమస్యల రహితంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, పనిచేసే అధికారులను మాత్రమే ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంపై ప్రత్యేక దృష్టి సారించి చురుకైన



కమిషనర్ ఆమ్రపాలినీ నియమించిన విషయం అందరికీ తెలుసునన్నారు. కమిషనర్ ప్రత్యేక రివ్యూ లతో అధికారులను పరిగెత్తిస్తున్నదని అన్నారు. కనుక అపార్ట్మెంట్ వాసులు తెలిపిన సమస్యలన్నింటిని జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయుం, సర్వరాజ్, కృష్ణ ,రత్నం, అపార్ట్మెంట్ సెక్రటరీ శ్రీదేవి, వీరభద్రుడు ,డాక్టర్ ఆంజనేయులు, మధుకర్ ,సీతారాం రెడ్డి ,విటల్ రెడ్డి, పండరీనాథ్ గౌడ్ ,జావిద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత ఏనిమిది ఏళ్ళపాటు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ,తనకు అప్పగించిన బాధ్యతలను, విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించి, అందరి ఆదరణను చూరగొన్న సీనియర్ మహ్మద్ అన్వర్ ఉల్ హక్ బదిలీ ప్రక్రియలో భాగంగా మూసాపేట్ వై జంక్షన్‌లోని ఆర్.ఓ.(ఎబి)రంగారెడ్డి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మహ్మద్ అన్వర్ ఉల్ హాక్ బదిలీ గురించి మాట్లాడుతూ తనకు శాఖ ఉన్నతాధికారులు ఏక్కడికి బదిలీ చేసిన తానుమాత్రం ఏమాత్రం వెనుకడుగు వేయనని,కార్యాలయంలో తనకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో నిర్వహించినప్పడే,తాను పనిచేస్తున్న రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడమే తన కర్తవ్యమని ఆయన "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమేనని,తానుమాత్రం బదిలీపట్ల ఏమాత్రం నిరాశకు గురికావడంలేదని,తాను ఏక్కడ పనిచేసిన తనకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తే చాలన్నారు.

## చిలకలగూడా శ్రీ సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా శ్రీ సాయిబాబా సమేత బాలాంజనేయ స్వామి ఆలయంలో దేవాలయ వ్యవస్థాపకులు నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3మంది లబ్ధిదారులకు రూ.13,81,500 చెక్కులను అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి, ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సైఫాబాద్ /మేజర్ న్యూస్ : అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను మృతి కి కారణం అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి. ఇతర స్టేషన్ సిబ్బంది ని అదుపులోకి తీసుకోవాలని, వారిని సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్.తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేసారు.

# ఘనంగా బోనాల పండుగ



భువనగిరి మేజర్‌న్యూస్ః బహర్‌పేట్‌లోని పోచమ్మతల్లి ఆలయం వద్ద ఆదివారం పీసీసీ కార్యదర్శి ప్రమోద్ కుమార్ కుటంబం సభ్యులతో కలసి భోనాల పండుగను నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శంకరయ్య హోటల్ గడ్డమీద గల బోడ్రాయి వద్ద కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ,ఊరెగింపుగా బహర్‌పేటలోని పోచమ్మ తల్లి ఆలయం వద్ద కు డప్పు చప్పులతో ,గోల్లకురమల డోలుతో,శివసత్తుల శిగాలతో ఆలయంనకు చేరుకుని,పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాటలాడుతు భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సుక సంతోషాలతో జీవించాలని,వర్షాలు నిండుగా కురియాలని,పైరు పంటలు మంచిగా పండాలని,భువనగిరిపై అమ్మ వారి కరుణ కటాక్షం నిండుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపా చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,పడిగెల రేణుక ప్రదీప్,నాయకులు దర్గాయి హరిప్రసాద్,కాల్య నాగరాజు,దాత్రిక్ విజేందర్,బెండ శ్రీకాంత్,పోత్నక్ అంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ ః** శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాస్దానం 19వ బోనాల ఉత్సవంలో భువనగిరి



పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గోని అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ముందుగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఉత్సవ కమీటి సభ్యులు చండి యాగంలో పాల్గోని,అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఆలయ పూజారులు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అమ్మ వారి ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమములో ఉత్సవ కమీటి సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్రి స్వామి గౌడ్,ముదికొండ రమేష్,గుండ శ్రీహరి,చిట్టెంపల్లి జంగయ్య,ఈడుదల విజయ్ నాయకులు చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,తాడూరు వెంకట్‌రెడ్డి పాల్గోన్నారు.

# గడ్డం కలమ్మ కుటుంబానికి ఆర్దిక సహాయం



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబం గడ్డం కలమ్మ గుండెపోటుతో మరణించడంతో విషయంను తెలుసుకున్న గ్రామ కాంగ్రేస్ పార్టీ శాఖ ఆద్వర్యంలో రూ॥10వేలను వారి కుటుంబం సభ్యులకు అందించారు. ఈ సందర్బంగా భీమిడి ప్రదీప్‌జీ మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్న గ్రామములో పార్టీలకు అతీతంగా నిరుపేదలను ఆదుకుంటుందని తెల్పారు. రాబోయే రోజులలో గ్రామములో మరిన్ని సేవా కార్యక్రమములు కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తామని తెల్పారు. అనంతరం గతంలో ఆక్సిడెంట్ అయి కోలుకుంటున్న ఉప్పు రాములు,ఉప్పు సువర్ణను,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు బాతరాజు నాగయ్యను కూడ ఆదివారం కలసి పరామార్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్ళి శివకృష్ణ,దేవాలయ కమీటి అధ్యక్షులు కుర్నాల వెంకటేశ్,మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్,మండల ప్రదాన కార్యదర్శి ఎర్ర విక్రమ్,ప్రదాన కార్యదర్శి చొప్పరి జనార్దన్,యూత్ అధ్యక్షులు డిల్లీ నాగరాజురెడ్డి,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ నరసింహ,మాజీ వార్డు సభ్యులు బాతరాజు జ్యోతి,లింగస్వామి,కోడెం గణేష్,మండల యూత్ లీడర్ రాయకొండ ప్రవీణ్,వనం మహేంద్రనాథ్,దర్నె పేందర్ జీ,తదితరులు పాల్గోన్నారు.

# బాలాజీ ట్రేడర్స్ కార్బన్ క్లినిక్ సెంటర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ ట్రేడర్స్ కార్బన్ క్లినిక్ సెంటర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై. శ్రీ బాలాజీ ట్రేడర్స్ కార్బన్ క్లీనిక్ సెంటర్ షాప్‌ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, యువజన విభాగ నాయకులు వివిఆర్, సాయి రాథోడ్, మకట్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రకటించాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం





వలిగొండ మేజర్ న్యూస్ః మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యం్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఈ నెల 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే చాందు మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, ఐటిపాములు పుష్ప, జిల్లా నాయకులు మల్లం వెంకటేశం, మంటి రమేష్, ఎక్కల దేవి శ్రీనివాస్, బందారపు రాములు, శ్రీనివాసచారి, మంటి లింగయ్య, మంటి శంకర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన మాసంపల్లి పరశురాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అరూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకున్న పరశురాం తోటి మిత్రులు 2003-04 బ్యాచ్‌కి చెందిన క్లాస్‌మేట్స్ అందరు కలిసి ఆదివారం పరశురాం కుటుంబ సభ్యులను పర మార్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అంతేకాకుండా మరణించిన మిత్రుని కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల సత్యనారాయణ మర్రి నాగరాజు పిసాటి మైసూరా రెడ్డి బోళ్ల ఐలయ్య మాసంపల్లి తిరుమలేష్, ఎలిమినేటి రామ్ రెబ్బర్స్ నరేష్, సొప్పరి ఆకుల మహేష్, తుమ్మల శేఖర్ పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ గరిడేపల్లి ముఖ్యకార్యకర్తల సమావేశం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ చల్ల శ్రీలతరెడ్డి గరిడేపల్లి స్ధానిక బిజెపి కార్యాలయంలో మండల స్ధాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 సీట్లకుగాను 8 సీట్లును గెలిపించి కాంగ్రెస్ పార్టీ సరి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు బిజెపి రాష్ట్ర జిల్లా మండల కార్యకవర్గ సెల్యూట్ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీల జాప్యం గురించి వివరిస్తూ రేషన్‌కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఫీజు రియంబర్స్‌మెంట్, రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థులకు ఇచ్చిన గ్యారెంటీలు, జాబ్ క్యాలెండర్ ధరణి ప్రక్షాలన, గోర్రెల పంపిణీ స్కాములపై ఈ ప్రభుత్వం నిగ్గు తేల్చేవరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. సమావేశంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, పోలిశెట్టి అంజయ్య, రామనేని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

శాలిగౌరారం మేజర్ న్యూస్ః రైతు భీమాకు ధరఖాస్తు చేసుకొని రైతులు ఈ ఆగస్టు 5వ తేది వరకు చేసుకోవాలని శాలిగౌరారం మండలం వ్యవసాయ అధికారిని సౌమ్య శృతి ఆదివారం కోరారు. జూన్ 28వ తేది వరకు డిజిటల్ సైన్ కలిగి, కొత్తగా వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, రైతు భీమా దరఖాస్తు ఫామ్‌లతో సంబంధిత జీరాక్స్ కాపీలు జత చేసి క్లస్టర్ వ్యవసాయ విస్తరణఅధికారికి ఆగస్టు 5వ తేదీ లోగా ఇవ్వాలన్నారు. 18-59 ఏళ్ల వయసు కలిగిన వారు మాత్రమే పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఇంతకు ముందు రైతు భీమా పథకం కింది అర్హులు అయిన వారి నామిని మృతి చెంది ఉంటే మార్చుకునే వెసులుబాటు జులై 30 వ తేది వరకు ఉన్నదని తెలిపారు. అర్హులు అయిన వారు గతంలో రైతు భీమా చేసుకోకపోయిన వారు కూడా ఈ సారి నమోదు చేసుకోవచ్చని ఏవో సౌమ్యశృతి అన్నారు.

సూర్య



### జూలై 27, 28న రామన్నపేటలో

# సిఐటియు జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జూలై 27, 28న రామన్నపేటలో జరిగే సిఐటియు జిల్లా క్లాసులకు జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. అదివారం యాదగిరిగుట్ట మండలం కేంద్రంలో స్థానిక నాయకత్వంతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తానని చెప్పిందని, సహజ వనరులైన బొగ్గు బావులను ప్రైవేటీకరణకు పూనుకున్నదని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా, మండల, పారిశ్రామిక కేంద్రాలలో కార్మికుల నిరసనలు, ధర్నాలు చేసి డిమాండ్స్ డేని నిర్వహించడం జరుగుతుందని, దేశ సహజ వనరులైన బొగ్గు గనులను, దేశ సంపదను అమ్ముతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి బొగ్గు గనులను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం వేలం వేస్తున్నారని దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను,కార్మిక హక్కులను తెలియజేయడం కోసం ఈ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఈ క్లాసుల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు పుప్పాల గణేష్, హమాలి యూనియన్ నాయకులు సుక్క పెద్ద వెంకటయ్య, నగేష్, అనిల్, సిద్దయ్య పాల్గొన్నారు.

### వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల విద్యుత్తు అధికారి నోముల సురేష్ కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి అని మండల విద్యుత్తు అధికారి నోముల సురేష్ కుమార్ సూచించారు. ఆదివారం ఆయన సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ మండల ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితి లోనూ తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోకుండా జాగ్రత్త ఉండాలని కోరారు.ఎక్కడైనా విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలినట్లతే వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియచేయాలని తెలిపారు. అదే విధంగా పార్కులలో గాని గ్రౌండ్‌లో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకో వద్దన్నారు. ఆరు బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని పేర్కొన్నారు. ఎవరు కూడ కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా గృహిణులు ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలన్నారు. రైతులు బావుల దగ్గర కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకుదన్నారు. వినియోగదారులు ఇంటి లోనికి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 2006-2007 బ్యాచ్ విద్యార్థులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండలం ఎరగండ్లపెల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 2006-2007 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మాల్ గ్రామంలోని సిరిపురం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత స్మృతులు స్మరించుకొని ఒకరీ ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు శ్రవణ్, ప్రసాద్, వెంకటరమణ, శ్రీశైలం, శ్రీనివాస్, మధుకర్, మల్లేష్, మహేష్, సంతోష్ యాదవ్, రామిని సంతోష్, రమేష్, పెద్దరాజు, మైపాల్ రెడ్డి, జ్యోతి, పార్వతమ్మ, సరిత, సంతోష, బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# టీజేయూ ఆద్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ఐ క్యాంప్



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రముఖ కంటి ఆసుపత్రి "సుమంత్ కంటి ఆసుపత్రి"సౌజన్యంతో యాదాద్రిభువనగిరి జిల్లా టీజేయూ జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు ఈ ఉచిత ఐ క్యాంపుకు తరలివచ్చినారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు కంటి పరీక్షలను నిర్వహించి అవసరము ఉన్న వారికి మందులు,కంటి అద్దాలు ఉచితంగా అందజేసారు. అవసరమైన వారికి కంటి అపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ తెల్పారు. అనంతరం జిల్లా టీజేయూ అధ్యక్షులు ఎండి షానూర్ బాబ మాటలాడుతు నిత్యం ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధి ఉంటు జర్నలిస్టులు సేవలు అందిస్తుంటారని తెల్పారు. ఇది కేవలం సేవా దృక్పదంతో చేసే వృత్తి అని తెల్పారు. నిత్యం జర్నలిస్టులు వృత్తి పరంగా రోడ్ల పైననే తిరుగుతు ఉంటారని,దుమ్ము,దూళి,ఎండ వాన,చలి కాలాలను లెక్క చేయకుండ వార్త సేకరణలో బీజీగా ఉంటు,సాయంకాలం తిరిగి సేకరించిన వార్తలను కంప్యూటర్ ద్వార పంపడం జరుగుతుందని తెల్పారు. తమ కోసం తమ జర్నలిస్టు వృత్తిని గుర్తించి తమ జర్నటిస్టులకు ఉచితంగా సేవలు అందించిన డాక్టర్లకు,ఆసుపత్రి యాజమాన్యంనకు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. అనంతరం డాక్టర్లకు జర్నలిస్టులు సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా మహిళ అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,మహిళ కార్యదర్శి కంది చంద్రకాళ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ దూడల అంబిక,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,సుధగాని నవీన్ గౌడ్,జిల్లా కోశాధికారి సిరిల్,జిల్లా సహయ కార్యదర్శి నోముల రవీందర్‌రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి పత్తిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్,ఆలేరు మండల అధ్యక్షులు చింతకింద వెంకటేశ్వర్లు,మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పల శ్రీనివాస్,రాజపేట మండల అధ్యక్షులు భూపతి శ్రీనివాస్,సభ్యులు మోహన్,సునీల్,దశరధ, సోమనర్సయ్య, సతీష్,శ్రీకాంత్,అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# విలాసాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ దొరికిన అంతర్ జిల్లా దొంగ

### 8 లక్షల పైగా విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : విలాసాలకు అలవాటు పడి స్నేహితులతో కలిసి దొంగతనాలు చేస్తూ కోదాడ పోలీసులకు దొంగలించిన వస్తువులను ఆదివారం కోదాడలో అమ్మేందుకు బంగారం దుకాణం వీధిలో సంచరిస్తుండగా పట్టణ పోలీసులకు పట్టుబడ్డ అంతర్ జిల్లా దొంగ. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా కోదాడ డివిజన్ పోలీస్ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం మామ కన్ను గ్రామానికి చెందిన సయ్యద్ అల్తాఫ్ అలియాస్ అఫ్రోజ్ అలియాస్ అప్పు అను వ్యక్తి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన బాబాయి వద్ద పెరిగినాడు అని, ఇతను స్నేహితుల ద్వారా తాగడం, ఆవారాగా తిరగడం బెట్టింగులు అలవాటు అయితన విలాసాలకు డబ్బులు లేక దొంగతనాలు చేయడం అలవాటు చేసుకుని దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి బయటికి రావడం మళ్ళీ దొంగతనాలు చేయడం అతని అలవాటని తెలిపారు. ఇతడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ఇళ్లలో మరియు కోదాడ పట్టణంలో మూడు ఇండ్లలో తాళాలు పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగిలించి నట్లు విచారంలో తెలిపినట్లు తెలిపారు. అతడి వద్ద నుండి సుమారు 8 లక్షల 35 వేల రూపాయల విలువ చేసే బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని అతడు పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు. అంతర్ జిల్లా దొంగను చేకచక్యంగా పట్టుకున్న పట్టణ సిఐ రాము, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# ఎన్నికల హామీలను పారదర్శకంగా అర్హులకు అందించాలి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్

చివ్వెంల మేజర్ న్యూస్ః దేశంలో, రాష్ట్రంలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వాలు ఎన్నికల హామీలు పారదర్శకంగా నిజమైన పేదలకు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయం, ధర్మ భిక్షం భవన్లో సూర్యాపేట పట్టణ విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులు కొమ్ముకాసే విధానాన్ని మానుకొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో అనేక్మంది పేద ప్రజలు నష్టపోతారని గుర్తు చేశారు. పట్టణంలో బలమైన ప్రజా సంఘాలను నిర్మించుకొని పట్టణ సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించి పార్టీని బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దికొండ శ్రీను, గుగులోతు రాజారామ్, నేలపట్ల చిన్న సైదులు, సురేందర్, హరి, శేఖర్, కప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

